# ఎవరికీ జరగంది — ఎవరికే జరగంది

లోకేశ్వర్రావు, అతని భార్య పార్వతమ్మా, కూతురు సీతామాలక్ష్మి ముగ్గురు హైదరాబాదు నుండి విజయవాడకి బంధువుల పెళ్ళివుంటే వచ్చారు. ముగ్గురూ హోటల్లో దిగారు.

పెళ్ళి అయిపోయింది. భోజనాల హడావిడీ, పెళ్ళికి వచ్చిన బంధువులూ, స్నేహితులూ అందరూ వెళ్ళిపోవడం అన్నీ అయిపోయాయి.

లోకేశ్వర్రావు కుటుంబం హోటల్ రూముకి వచ్చిపడ్డారు.

"ఇంత దూరం ఇంత ఖర్చు పెట్టుకుని ఇలా వచ్చి అలా వెళ్ళిపోతే ఎలాగండి — ఓ రెండ్రోజులు ఇక్కడ ఉండి వెళ్దాం" అంది పార్వతమ్మ.

"అవునాన్న— అన్నీ చూద్దాం నాన్నా—" అంటూ చిందులు వేసింది సీతామాలక్ష్మి.

"అసలు ఈ మైండు ఎదగనిదాన్ని పెళ్ళెవడు చేసుకుంటాడు?" అన్నాడు లోకేశ్వర్రావు విసుక్కుంటూ.

"మైండెదగడం ఎందుకునాన్నా — శరీరం ఎదుగుతే చాల్దా?—" తండ్రిని వెర్రిబాగులోడిని చూసినట్టు చూస్తూ అడగింది సీతామాలక్ష్మి.

లోకేశ్వర్రావు చెంపలేసుకున్నాడు.

"ఇంతకీ మనం విజయవాడ ఊరు చూడ్డం గురించి ఏం చేశారు?" రెట్టించి అడిగింది పార్వతమ్మ.


"ఇదేం హైదరాబాదు కాదు హాయిగా ఆటోల్లో ఎక్కి కూర్చుని తిరగడానికి — ఇక్కడ ఆటోలు ఉండవు. రిక్షా ఎక్కితే గంటల తరబడి లాగుతాడు ఈ ఇరుకు రోడ్లలో. ఇంక సిటీ బస్సెక్కితే.... ఆ రష్లో మనకి నరకం కనిపిస్తుంది...."

"అయినా ఓ రెండ్రోజులు సర్దుకోడానికేవయ్యింది — చెప్పడం మరిచా— ఆర్నెల్ల క్రితం మీరు మంచం పట్టినప్పుడు మీకు తగ్గితే దుర్గ గుడికొస్తానని మొక్కుకున్నా—" అస్త్రం వదిలింది పార్వతమ్మ.

"సర్లే — నాక్కూడా ఈ రెండు రోజులూ ఆఫీసు పనుల నుండి రిలీఫ్ దొరుకుతుంది" అన్నారు.

"భలే భలే...." చప్పట్లుకొట్టి ఎగిరింది సీతామాలక్ష్మి. ఆ రాత్రికి వాళ్ళు రెస్టు తీసుకున్నారు.

మర్నాడు దుర్గగుడికి వెళ్ళడంకోసం బస్సుస్టాండులో నిల్చున్నారు ముగ్గురూ—




అంతలో బస్సొచ్చింది. ముగ్గురూ వెనక గేట్లోంచి ఎక్కేసారు.

వెనకగేటుని ఆనుకుని వున్న చివరవరస సీట్లో చివర కూర్చుని వున్న మనిషి ఓ గావుకేక పెట్టాడు.

"ఎదరకి జరగండి— ఎదరకి జరగండి...."

అతని అరుపుకి లోకేశ్వర్రావు కర్ణభేరి కంపించింది. పార్వతమ్మ కొప్పు ఊడిపోయింది. సీతామాలక్ష్మి పైట జారిపోయింది.

లోకేశ్వర్రావు అరిచేత్తో చెవులు రుద్దుకున్నాడు. పార్వతమ్మ గొణుక్కుంటూ కొప్పుముడి చుట్టుకుంది. సీతామాలక్ష్మి పైట సర్దుకుంది.

"ఆ— రైట్...." అన్నాడు వెనక సీట్లోని అతను గట్టిగా అరుస్తూ....

"రైట్— రైట్—" అని మరో రెండు గొంతులు శృతి కలిపాయ్.... ఒకటి డ్రైవరు సీటు దగ్గర్నుండి, మరొకటి బస్సు మధ్యలోంచి బస్సు మధ్యలోది కండక్టరు గొంతు.

బస్సు ఫుల్ రష్‌గా ఉంది. వీళ్ళ ముగ్గురికి కూర్చోడానికిచోటులేదు

"ఆ.... ఎదరకెళ్ళాలండి...." ఏమండోయ్ మిమ్మల్నే—" అరిచాడు వెనక సీట్లోని అతను.

అతని అరుపుకి పార్వతమ్మ కొప్పు అదిరింది సీతామాలక్ష్మి. పైట రివ్వు రివ్వున ఎగిరింది.

లోకేశ్వర్రావు వెనక్కి తిరిగి వెనక సీటాయన్ని చూశాడు.

"అలా సూత్తారేటండి— మిమ్మల్నే— ఎదరకి జరగాలి— ఎదరకి జరగాలి.... జరగండి—జరగాలంతే— ఎదరకి— ఎదరకి—" అన్నాడు గోలగోలగా.

"ఎలా జరగాలయ్యా— ముందు చూడు ఎంత రష్‌గా ఉందో.... స్థలం ఏదీ?—" అన్నాడు లోకేశ్వర్రావు.

"అందరూ జరగడం లేదు? జరగాలండీ— ఎదరకి జరగాలి...." ఇంకా గట్టిగా అరిచాడు వెనక సీటాయన.

పార్వతమ్మ కొప్పుముడి లటుక్కున ఊడిపోయింది. సీతామాలక్ష్మి పైట మళ్ళీ చటుక్కున జారిపోయింది.

"అబ్బ పాడుగోల.... ముందుకు జరగండీ. బాబూ కొప్పదరిపోతూంది —" అంది ముడి చుట్టుకుంటూ పార్వతమ్మ.

సీతామాలక్ష్మి సిగ్గుపడుతూ పైట సర్దుకుని "ఎదరకి జరుగు నాన్నా...." అంది వెనక నుండి తోస్తూ.

లోకేశ్వర్రావు చెవులు రుద్దుకుంటూ ముందుకు జరిగాడు జనాన్ని తోసుకుంటూ. భార్య,కూతురు అతన్ని ఫాలో అయ్యారు.

"ఎదరకి జరగండి—ఎదరకి జరగండి...." అన్నాడు వెనక సీటాయన.

లోకేశ్వర్రావు వెనక్కి తిరిగి కోపంగా చూశాడు.

"వెళుతూనే ఉన్నాం కదయ్యా ఎందుకలా అరుస్తావ్?"

వెనకసీట్లోని అతను గరగరా నవ్వాడు. (అరిచీ అరిచీ అతని గొంతు రాచుకుపోయి రఫ్‌గా తయారైంది. అందుకే గరగర నవ్వాడని రాశా)

"భలేవారే మాష్టారూ.... మిమ్మల్ని చూసికాదు అరిచింది.... మేమలా అరుస్తూనే ఉంటాం.... హిహి.... గరగర.... హిహి.... ఈ ఊరికి కొత్త?.... అ.... ఎదరికి జరగండి.... ఎదరకి...."

లోకేశ్వర్రావు ఇంకాస్త ముందుకి తోసుకు జరిగాడు. పార్వతమ్మ, సీతామాలక్ష్మి కూడా ముందుకి జరిగారు.

హఠాత్తుగా ఇంకా గోలగా అరుపులు వినిపించాయ్.

"ఎదరకి జరగండి.... ఎదరకి జరగండి—"

లోకేశ్వర్రావు కంగారుగా చుట్టూ చూశాడు. పార్వతమ్మ కొప్పు ముడి ఊడిపోకుండా రెండు చేతుల్తో గట్టిగా పట్టుకుంది. సీతామాలక్ష్మి "ఛీపాడు...." అంటూ పైటని అదిమి పట్టుకుంది.

డ్రైవరు దగ్గర మనిషో, కండక్టరూ, చివరిసీటు మనిషో ఒక్కసారి అరవడం మొదలు పెట్టారు.

"ఎదరకి జరగండి.... ఎదరకి జరగండి.... ఎదరకి జరగండి-"

మూడు పక్కల నుండి హోరుగా అరుస్తున్నారు.... ముగ్గురూ....

ఇంతలో బస్సు ఒకచోట ఆగింది.

"ఎక్కవయ్యా ఎక్కు.... ఎక్కవేం?" చివరిసీటతను కిందికి రోడ్డుమీదికి చూస్తూ అరిచాడు.

"ఊహు— నేనెక్కను—"

"ఎందుకెక్కవు?— బస్సు ఆపమన్నావుగా" అని బస్సుదిగి అతని రెండు చేతుల్తో వాటేస్కుని బస్సులోకి విసిరేసి తనూ ఎక్కి "రైహై—ట్" అని అరిచాడు వెనక సీటతను.

"బాబోయ్— నేనేం బస్సు ఆపమన్లేదురో నాయినో—చంకలో దురదేస్తే గోక్కోడనికి చెయ్యెత్తానురో దేవుడో—" అని అఘోరిస్తున్నాడు అతను.

లోకేశ్వర్రావు ఆశ్చర్యపోయాడు.

"అదేవిటి అతన్ని అలా బలవంతంగా బస్కెకించేశారు?" అని పక్కనున్న అతన్ని ప్రశ్నించాడు.

పక్కనతను ఆశ్చర్యంగా లోకేశ్వర్రావు వంక చూశాడు.

"బలవంతంగా ఎక్కించడం ఏమిటి అతను చెయ్యెత్తాడుగా?"

"చెయ్యెత్తింది బస్సాపడం కోసం కాదుగా?"

"చూస్తే మీది విజయవాడ కాదులా ఉంది— ఇవి ప్రైవేటు బస్సులు— బస్సు సాపుల్లోనే కాదు— దార్లో ఎక్కడైనా ఎవరైనా చెయ్యెత్తి బస్సు ఆపేసి ఎక్కెయ్యొవచ్చు. ఎవరైనా పొరబాట్న రోడ్డు మీద చెయ్యెత్తుతే డ్రైవరు బస్సాపుతాడు. కండక్టరూ, క్లీనరూ వగైరా వగైరా బస్సుదిగి చెయ్యెత్తిన మనిషిని బస్సు ఎక్కించేస్తారు. ఒక్కో

క్కప్పుడు రెండు మూడు బస్సులాగి వాటి తాలూకు మనుషులు చెయ
త్తిన మనిషికోసం దెబ్బలాడి తన్నుకు వచ్చిన సంఘటనలు కూ
ఉన్నాయ్ —"

లోకేశ్వర్రావు కళ్ళు చెమ్మగిల్లాయ్—

"ఇక్కడి వాళ్ళకి ఎంత స్వామిభక్తి!— బస్సు ఓనరుకి లాభా
సంపాదించడంకోసం వీళ్ళు ఎంత కష్టపడ్తారు—"

ఇంతలో కండక్టరు వచ్చాడు. లోకేశ్వర్రావు టిక్కెట్స్ తీ
కున్నాడు.

"ఎదరకి జరగండి.... ఎదరకి జరగండి —" గట్టిగా అరిచా
కండక్టరు.

"చోటెక్కడుందయ్యా? —" విసుక్కున్నాడు లోకేశ్వర్రావు.

కండక్టరు అంతకన్నా ఎక్కువే విసుక్కుని జేబులోంచి టేపు తీ
లోకేశ్వర్రావు ముందున్న మనిషికీ, లోకేశ్వర్రావుకీ మధ్య దూరం కొ
చాడు.

"హా — ఒకటిన్నర అంగుళాల చోటుంది.... చోట్లేదంటారేం
ఎదరకి జరగండి...." అన్నాడు.

డ్రైవరు పక్కన సీటతనూ వెనక సీటతను కూడా "ఎదర
జరగండి" అంటూ అరిచాడు.

"మీకిలా అరవడం బాగా అలవాటనుకుంటా—" అన్నాడు కం
క్టరుతో లోకేశ్వర్రావు.

"అవునండీ— నిద్రలో కూడా అరుస్తుంటాం— ఒక్కోసా
రాత్రి నేను పక్కలో పడుకుని ఎదరకి జరగండి— ఎదరకి జరగం
అని నిద్రలో కలవరిస్తుంటే మా ఆవిడ నేను తనతో అంటున్నానని అన

అలా జరుగుతూ.... జరుగుతూ — ఇంట్లోంచి రోడ్డు మీదికి వచ్చేసి
డే నిద్రపోతుంటుంది"అంటూ ఫకాల్మని నవ్వి మళ్ళీ కర్తవ్యం
చ్చి "ఎదరకి జరగండి — ఎదరకి జరగండి —" అని అరిచాడు.

లోకేశ్వర్రావు, సీతామాలక్ష్మి, పార్వతమ్మా ముందుకు జరిగారు.

ఇంతలో డ్రైవరు పక్కనున్న సీట్లో కూర్చున్నతను ముందు లోంచి ఎక్కిన జనాన్ని "ఎదరకి జరగండి— ఎదరకి జరగండి" టూ వెనక్కి తరిమాడు. వెనక సీట్లో కూర్చున్న మనిషి వెనకగేట్లోంచి న వాళ్ళని "ఎదరకి జరగండి— ఎదరకి జరగండి...." అంటూ దుకు తరిమాడు.

అలా జనం అట్నుండీ.... ఇట్నుండీ వచ్చి మధ్యలో కుప్పగా క్కుపోయారు. వాళ్ళమధ్య లోకేశ్వర్రావు పార్వతమ్మా, సీతామాలక్ష్మి గిపోయారు.

ఆ విధంగా వాళ్ళు రెండు రోజులు విజయవాడ బస్సుల్లో నలిగి దరాబాదు చేరారు.

రెండు నెలలు గడిచి పోయాయ్....

ఒకరోజు సీతామాలక్ష్మి హఠాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయింది. కేశ్వర్రావు పరుగెత్తుకువెళ్ళి లేడీ డాక్టరుని తీసుకొచ్చాడు. ఆమె మాలక్ష్మిని పరీక్ష చేసి "కంగ్రాచ్యులేషన్— మీఅమ్మాయికి రెండో మీరు తాతయ్య కాబోతున్నారు" అని లోకేశ్వర్రావుతో అంది.

పార్వతమ్మ, లోకేశ్వర్రావూ గుండెలు బాదుకుని ఘొల్లుమన్నారు. డాక్టరు నాలుక్కొరుక్కుని వెళ్ళిపోయింది.

లోకేశ్వర్రావు దంపతులు సీతామాలక్ష్మిని నిలదీసి అడిగారు వడేవాడు" అని.

సీతామాలక్ష్మి లబ్బున మొత్తుకుంది. "బాబోయ్— నా తెలీదు" అంది.

"విజయవాడలో పెళ్ళికి వచ్చిన వాళ్ళలో ఎవరైన మాయమాట చెప్పి లొంగదీసుకున్నారా?" అని అడిగాడు లోకేశ్వర్రావు.

సీతామాలక్ష్మి "బాబోయ్.... ఎవరూ ఏం చెయ్యలేదు" అంది ఏ మంటూ.

"పోనీ ఎవరైనా మానభంగం చేశారా?.... భయం లేదు. నిన్నేమీ అనం చెప్పు" అంది పార్వతమ్మ.

దానికీ కాదంది సీతామాలక్ష్మి.

ఏదీ కాదయితే మరి సీతామాలక్ష్మికి కడుపెలా వచ్చింది? దా కారకులైన వాళ్ళని కనిపెట్టి శిక్షించాలని అనుకున్నాడు లోకేశ్వర్రా

తనకి తెలిసిన ప్రైవేట్ డిటెక్టివ్ పాండురంగానికి కేసు అ జెప్పి సీతామాలక్ష్మిని అన్యాయం చేసిన వాడెవడో చెప్పమని కోర లోకేశ్వర్రావు.

పాండురంగం రంగంలోకి దిగాడు. విజయవాడ వెళ్ళి అక్క ఇన్వెస్టిగేషన్ చేశాడు. ఎక్కడా ఏమీ క్లూ దొరక లేదు. హైదరాబాదు అంతకంటే దొరకలేదు.

హఠాత్తుగా అతని మెదడులో ఓ ఆలోచన మెరుపులా మెరిసిం పాండురంగం లోకేశ్వర్రావు ఇంటికి పరుగెత్తాడు.

"విజయవాడలో మీరు సిటీ బస్సెక్కారా?" అని అడిగాడు పాం రంగం లోకేశ్వర్రావుని.

"ఎక్కాం— ఏం?" ఆశ్చర్యంగా చూశాడు లోకేశ్వర్రావు.

"ఎదరకి జరగండి.... అంటూ కండక్టరూ, బస్సు ముందు సీ వాడూ వెనక సీట్లోవాడు అరిచారా?"

"అరిచారు— ఏం"

"మీరు ముందుకు జరిగారా?"

"జరిగాము — ఏం?"

పాండురంగం ఘొల్లున నవ్వాడు. "ఇంకేమిటి?— కేసు పరిష్క-
ంపబడినట్టే—"

"ఎలా?—"

"మీ అమ్మాయిని బస్సులోనే ఎవరో పాడు చేశాడు...."

"అదేమిటి?.... అంతమంది జనంలో.... మేమందరం ఉండగా-
దీ మా అమ్మాయికి కూడా తెలియకుండా.... ఇదెలా సాధ్యం?" లోకేశ్వ-
రావు కళ్ళు పెద్దవి చేసి చేశాడు.

"మరి విజయవాడ సిటీ బస్సులంటే ఏవనుకున్నారు. పాసింజర్లు-
కరికి ఒకరు మధ్యలో కాస్త కూడా స్థలం లేకుండా నొక్కుకుపోయి-
ంటారుకదా....అంతిదిగా శరీరాలు నొక్కుకుపోయి ఉండడంవల్ల మనం
రీరాన్ని ఎవరు ముట్టుకుంటున్నారో ఏం చేస్తున్నారో మనకేమీ అర్థం
దు. దానికి తోడు ముడుపై పుల్నుండి మతిపోయేలా "ఎదరకి జరగండి-
దరికి జరగండి" అని అరుపులొకటి. ఆ సమయంలో ఎవరైనా శీలాన్ని
పహరించినా తెలీదు. మీ అమ్మాయి విజయవాడ సిటీ బస్సులోనేశీలాన్ని
ోల్పోయింది. ఎవరివల్ల కోల్పోయిందో చెప్పడం కష్టం. ఇదివరకు నా
గ్గరికి ఇలాంటి కేసులే రెండొచ్చాయి. కాబట్టి వెంటనే కారణంతెల్సుకో-
లిగాను" అన్నాడు పాండురంగం.

లోకేశ్వర్రావు, పార్వతమ్మ, సీతామాలక్ష్మి ఘొల్లుమన్నారు. ❋